# బస్సులో పది నిముషాలు

ఆఫీసుకు వెళ్లాలని బస్సుస్టాండు చేరి నుంచున్నాను.

శీతకాలం ప్రొద్దున్న తొమ్మిదిగంటలు. సూర్యుడు రెపరెపలాడుతూ ఆకాశవలయంలో అంతస్థులు ఎక్కుతున్నా, రివ్వున వీచే శీతగాలి చలిమాత్రం కరుస్తోనే వుంది.

స్టాండుకు రెండు అడుగుల దూరంలో ఒక చింతచెట్టు, ఎదురుగా రెండు గుడిసెలు వాటి వెనకాల పచ్చటి పొలాలు ఉన్నాయి. బస్సు స్టాండుకు వెనకాల ఒక ఫ్యాక్టరీ దాని తాలూకు ఉద్యోగస్తుల యిళ్ళు, ఆ యిళ్ళ ఆవరిస్తూ మొక్కల తుప్పలు ఆ తుప్పలమధ్య పగిలిఉన్న కల్లు కుండలు ప్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ ప్రదేశం జాగ్రత్తగా పరిశీలిస్తే గ్రామ, నగరాల వాతావరణాలు రెండూ మిళితం చేసుకున్నట్టు కన్పిస్తుంది.

నేను పుట్టింది పల్లెటూరు మసలుతున్నది మహా నగరం ఈ రెంటి వాతావరణాల సంఘర్షణ నాలోనూ ఉంది. స్వరూపాలు వేరైనా ఆ ప్రకృతికి, నాకు ఏదో సన్నిహిత్వం కనిపించింది.

ఆ పక్కనే ఉన్న మేకల దుకాణంనుంచి మాంసం గంపల్లో పోతూంది. కనుచీకటి పడగానే కల్లు త్రాగి, కళ్ళు మూసుకుని విశ్రమించిన కార్మికులు నిన్న మరిచిపోయి నేటి దినచర్యకు ఉపక్రమిస్తున్నారు. ఉద్యోగస్తులు క్రొత్త ఇస్త్రీమడతలతో భోజనం చేసి బరువైన శరీరాలతో తాంబూలం నములుతూ, ఒగరుస్తూ, గబగబ సైకిళ్ళమీద పోతున్నారు. కాలం ప్రపంచాన్ని దూసుకు పరుగెడుతోంది. వాటి రాపిడిలో కనిపించే మార్పుమాత్రం చిత్రంగానే ఉంది.

ఒక నల్లటి పంతులమ్మ, యిద్దరు స్కూలు కుర్రాళ్ళు నా ప్రక్కనే వచ్చి నిలిచారు బస్సుకోసం.

చెట్ల కొమ్మలచాటులో దూరాన్నుంచి ఒక బస్సు ఎండ వెలుగులో తళుక్కున మెరిసింది. మరుక్షణంలో రాధారి పడవ నీళ్ళను చీల్చుకుని మెల్లిగా నడుస్తున్నట్లు, ఆ బస్సు కూడా బరువుగా, మెల్లిగా, ఒక లావుపాటి మనిషి పరుగులా, రోడ్డును రాసుకుంటూ నా ధగ్గరికివచ్చి ఆగింది.

నేను బస్సు ఎక్కాను. నా వెనకాలే పంతులమ్మ, స్కూలు కుర్రాళ్లు కూడా ఎక్కారు కానీ కూర్చోడానికి స్థలం లేదు.

బస్సులో ఒకవైపు కాలేజీ అమ్మాయిలు రంగు రంగు చీరలతో నలిగిపోని

ఇస్త్రీమడతలలో నాజూకుగా కూర్చున్నారు, పుస్తకాల దొంతరలు చేత్తో పట్టుకుని ఇంద్రధనస్సులా, పంగనామంను పెట్టుకున్న ఒక ఆచారి మాష్టారు ఆనాడు తను చెప్పవలసిన పాఠాలు నిమీలిత దృష్టితో మౌనంగా వల్లె వేసుకుంటున్నారు. గత జీవిత స్మృతులు స్మరించుకుంటూ ఒక వితంతువు తనలో నవ్వుకుంటోంది. నేను ఒకప్పుడు పెళ్ళిచూపులకు వెళ్ళిన ఒక పెండ్లికాని అమ్మాయి నాకేసి కొరకొర చూస్తోంది. ఒక పల్లెటూరి యాదయ్య తన గొంగళితో యితరలపై యిష్టమొచ్చినట్లు బరుకుతూ, చేతిలోని పొడుగాటి కఱ్ఱతో ప్రక్కవాళ్ళను పొడుస్తున్నాడు. ఇటు సంసారానికి అటు హోదాకీ సరిపోని జీతంతో కాలక్షేపం చేస్తున్న ఒక ఆఫీసరు తను ఎప్పుడు కారు కొనగలనా ఎప్పుడు యీ బస్సు బెడద తప్పునా అని విచారిస్తున్నాడు ఒక పెద్దమనిషి ఆనాటి వార్తలు పత్రికలోంచి కళల్లోకి పీల్చుకుంటున్నాడు కంగారుగా. ఇటు ఉద్యోగం అటు సంసారం ఈదుకోవడం కష్టమైపోతున్న ఒక నలభై యేండ్ల లావుపాటి గర్భిణి పంతులమ్మ, విశ్రాంతిలేక, కళ్ళకింద నల్లటిజీరలతో శ్రమదేవతలా ఉంది.

ఒక యువకుడు హుందాగా లేచి నిలబడ్డాడు "మీరు కూర్చోండి" అంటూ నల్లటి పంతులమ్మ వైపు తిరిగాడు ఔదార్యంతో, ఆమె నల్లతనం అతనికి ఫరవాలేదనిపించింది.

పంతులమ్మ మాట్లాడలేదు. పైగా, ఆఖాళీ చేసిన సీటులో కూర్చోనూలేదు. పొట్టకోసం నాగరికతతో ఉద్యోగం చేస్తున్నా, ఆమెలో స్త్రీ సహజమైన బిడియం, మగవాళ్లంటే భయం పోలేదనిపించింది.

సీటు ఖాళీచేసిన యువకుడు ప్రక్కనే కూర్చున్న పల్లెటూరి యాదయ్య "ఏందయ్యా" అంటూ గావుకేక పెట్టాడు.

ఆ నల్ల పంతులమ్మకేసి అదేపనిగా చూస్తున్న ఆ యువకుడు ఉలిక్కిపడ్డాడు పాపం! యాదయ్య నల్లకాలు ఆ యువకుడి నాడాల బూటు క్రిందపడి, కొంచెం ఎరుపు రంగు దాల్చింది. ఆ అమాయకుడు బాధగా కోపంతో ఆ యువకుడి వైపు చూశాడు. యువకుడు మళ్ళీ పంతులమ్మవైపే చూశాడు. ఆ యాదయ్య గావుకేకకు బస్సులోని జనం గొల్లుమని నవ్వారు. కాలేజీ అమ్మాయిలు కిల కిల మంటూ జేబురుమాళ్ళలో తమ నవ్వులు దాచుకున్నారు.

ఆ పంతులమ్మ, ఆ యువకుడి మధ్య మామూలు బస్సు పరిచయమేకాక, బ్రతుకుల పరిచయం కూడా ఉన్నట్టుంది. కాకపోతే ఆ యువకుడు అంత దీనంగానూ ఆ పంతులమ్మ అంత చిరాకుగానూ చూడవలసిన అవసరం లేదు.

మషీరాబాదు

ఒక సేటు హడావుడిగా దిపోయాడు

నేను కూర్చున్నా.

నా ప్రక్కనే కూర్చున్న పెద్దమనిషి నాకేసి తదేకధ్యానంతోచూస్తున్నాడు నాకు భయం వేసింది.

ఒక ఖద్దరు లాల్చీ, ఒక చేనేత పంచ, జలతారు కండువా, కళ్ళజోడు నెరిసిన చిన్న వెంట్రుకలు పరిచిన బట్టతల, పరపతి గడించుకున్న పెద్ద మనిషిలా కనిపించాడు.

"మీ పేరేమిటండి?" గట్టిగా మాట్లాడాడు. ఆ ధోరణి చూడగా, ఆయనకు చెముడున్నట్లు తెలుస్తునే వుంది.

ఆ బస్సులోని జనమంతా నాకేసి చూశారు. ఆయన ఆ ప్రశ్న మళ్ళీ రెట్టించాడు.

కోర్టులో బలవంతంగా తప్పు సాక్ష్యం యివ్వవలని వచ్చినంత బాధపడ్డాను. తప్పనిసరిగా మర్యాదకు మాట్లాడాను.

"తమరిని ఎప్పుడూ నే చూడలేదు." నా ప్రశ్న వినిపించుకోలేదు ఆయన.

"మీరు చింతా వారి అబ్బాయి కదూ. మీ పోటో చూశాను. మీరు యిక్కడే వుంటున్నారని మొన్న మా తోడల్లుడు చెప్పాడు. ఇంకా మీకు పెళ్ళి కాలేదుటగా?"

ఇటువంటి ప్రసక్తి పదిమంది కూర్చున్న బస్సులో వస్తుందంటే ఆయన ప్రక్కన నేను కూర్చోకుండా ఉండేవాడిని. ఇటు కూర్చోలేక అటు సమాధానం చెప్పలేక, లేచినుంచుని మరో చోటుకు పోలేక చాలా తికమకలో పడ్డాను.

"ఊc, ఇప్పుడు ఎక్కడ పని చేస్తున్నారూ? ఏమిస్తారేమిటి?" ఆయనలో ఆయన ఒక నవ్వు నవ్వుకున్నాడు. "చిన్నప్పుడు ఒకసారి నిన్ను చూశాను. అప్పుడు బక్కపలచగా సన్నంగా ఉండేవాడవు. ఇప్పుడు మంచి పుష్టిగా, అందంగా తయారయ్యావే?" మళ్ళీ నవ్వుకున్నాడు.

ఆ సంభాషణ భరించలేక పోయాను ఆయన మాటలు యింక ఏదో విధంగా ఆపాల నుకున్నాను.

"నేను చింతా వారి అబ్బాయిని కాదండి" అబద్ధమాడాను. నన్నెరిగిన కొంతమంది నవ్వారు నన్నెరుగని బస్సులో జనం ఆ సంభాషణ విని మరీ నవ్వారు.

ఆ పెద్దమనిషి నా భుజం తట్టాడు ఆప్యాయంగా నా మాట విననట్లు లేదో "నీ గోత్రం?" అని నాకేసి ఆత్రుతతో చూశాడు.

రహత్‌మహెల్, కండక్టరు అన్నాడు

"అరెరే దిగిపోవాలే!" అంటూ కంగారుగా లేచాడు ఆయన

"హమ్మయ్య బ్రతికానని" సంతోషించాను

మళ్ళీ నిన్ను కలుసుకుంటానోయి! నువ్వు ఎక్కడుంటున్నావు"

"ప్రాగాటూల్సు ఫ్యాక్టరీ వద్ద" అని గట్టిగానే అన్నాను ఆయనకు వినిపించాలని. ఆ మాట వినిపించక పోతే, నా సమాధానం కోసం నన్ను పీడిస్తూ ఆయన అలాగే నిలుచుని బస్సు ఆపే సేయగలడనిపించింది.

"ఉహు మంచిది. మా బావమరిది యీ ప్రక్కనే వుంటున్నాడు వాళ్ళ యింటికి వెడుతున్నా!" అంటూ దిగిపోయాడు.

చెరుకుపిప్పిలా నలిగిపోయిన నాకు ఆయన వెళ్ళిపోడంతో, చెరుకు పానకం త్రాగినంత హాయి కలిగింది.

ఒక అమ్మాయీ పరిస్థితి చూసి తెగ నవ్వుతోంది.

ఆమె నన్నెరుగును. నేను ఆమె నెరుగుదును. కాని యిద్దరం ఎప్పుడూ మాట్లాడుకోలేదు. కారణం, ఎప్పుడూ ఆ బస్సులోనే కలుసుకోడం, విడిపోడం జరుగుతోంది. బాహ్యంగా సృష్టించుకున్న సంబంధాలకన్న మనిషి మనస్సులోని సంబంధాలు ఎన్ని లోలోపలనే అణగి పోతున్నాయో అనిపించింది.

రహత్ మహెలులో 'జయసింహ' సనిమా నడుస్తోంది. పిన్న వయసులోనే రాజకుమారుణ్ణి, పెద్ద మనిషిలాంటి అతని తండ్రి సోదరుడు మోసంచేసి, సింహాసనం సంపాదిద్దామనుకున్నాడు. పిన్న వయసు రాచకుమారుడు పంచుకున్న మమతలు ద్వారానే తిరిగి రాజ్యం సంపాదించుకున్నాడు.

మమతల మాధుర్యం మనుష్యులు బ్రతుకే మార్చేస్తుంది. అది సృష్టించుకుంటే రావు. సహజంగా జన్మించాలి. ఒక తల్లి ఒడిలోని పిల్లవాడు జయసింహ బొమ్మను వేలు పెట్టి చూపిస్తూ హాయిగా నవ్వాడు మళ్ళీ జనం ఎక్కారు. బస్సు చాలా రద్దీగా వుంది.

కాలేజీ అమ్మాయిలలో కలకలం బయలుదేరింది. టిక్కెట్టు కొనుక్కుంటూంటే, ఒక అమ్మాయి పర్సులోంచి ఒక అర్దరూపాయి జారి, గుండ్రంగానడిచి, మగవాళ్ళ పాదాల కింది బూట్ల అడుగున ఎక్కడో దాక్కుంది. ప్రతీవాడు తన బూట్ల కింద వెదికాడు. ఆ అమ్మాయికి సాయంచేసి, తాను సంతోషించి, ఆమెను సంతోషింప చేద్దామని. ఆ అర్ధరూపాయి ఏ వరదల్లో పడిందో ఎక్కడ దాక్కుందో కాని కనిపించలేదు. తనకు విడాకులిచ్చిన ఆ అర్దరూపాయి గురించి యింక ఏమీ ఆలోచించడం యిష్టంలేక ఊరుకుంది ఆ అమ్మాయి. టిక్కెట్టు యిచ్చేసిన కండక్టరు కళ్లు లోపల ఆనందంతో

మెరిసాయి. ఎలాగయినా బస్సుకీ అతనికీ ఉన్న సన్నిహిత సంబంధం ఎవరు కాదనగలరు?

గోల్కొండ చౌరస్తా.

ఒక ఆడ మనిషి కోళ్ళగంపతో బస్సులోకి వచ్చింది. వెనకాలే ఒక నల్ల చారల కోటు తలపాగా; ఉన్న ఒక పొట్టినాయుడు, నల్గురు ఆడవాళ్లు ఎక్కారు.

గంపలో కోళ్ళు ఖువుఖువుమంటున్నాయి. జనమంతా కోళ్ళగంపచూసి నవ్వుకున్నారు.

"ఓయ్, యీ కోళ్ళగంప తెచ్చేవేమిటి?" కండక్టరు అరిచాడు.

"నీకు దణ్ణం దొరా, సాన దూరం పోవాలి. పైసలు తీసుకో!" కండక్టరు నవ్వాడు. సంతృప్తితో నవ్వుకున్నాడు. పొట్టినాయుడు కూడా టిక్కట్టు కొన్నాడు. అతని వెనకాల వచ్చిన ముప్పయేళ్ళ వయ్యారి "ఏంది మామయ్యోయి! ఎన్ని టిక్కట్లు కొంటివి?" అంటూ నాయుడుకేసి చూసింది.

"ఒక్కటేనే!" కులుకుతూ నవ్వాడు నాయుడు.

"ఓరి నీ యిల్లు బంగారంగానూ! ఇంత డబ్బు గడిస్తివి! మమ్మల్ని వదిలి ఒక్కటే కొంటివా? అట్టైతే నేనే కొందుగా నీకు టిక్కట్టు?" ఆమె పెద్ద కళ్ళు వయ్యారంగా గుండ్రంగా తిరిగాయి. ఆమె నున్నని బుగ్గలు చిరునగవుతో సొట్టపడ్డాయి. నాయుడు బావ, వెంకి జ్ఞాపకం వచ్చారు. కానీ ఒక్కటే తేడా. ఆమె వెంకిలాగే ఉంది, అతను మాత్రం "మామయ్య" అయిపోయి ప్రేమ మీదకన్న ధనం మీద మోజు కుదుర్చుకున్నాడు. ఆ వయ్యారి మాటలకు బస్సులోని జనమంతా కలుకుతూ నవ్వులు లోలోపలే మ్రింగుకున్నారు.

"ఏటొసే మా సోగ్గా మాట్టాతున్నావు హొహొహి" అంటూ నాయుడు నవ్వాడు. బస్సు బర్రుమంటూ వేగంగా నడుస్తోంది.

చార్మినార్ చౌరస్తా.

చాలా మంది ఉద్యోగస్తులు బస్సు దిగారు. బస్సు చాలా ఖాళీ అయింది. ఒకరిద్దరు చిన్న అమ్మాయిలు, యంబి.బి.యస్ చదువుతున్న ఒక ఆచార్యుల అమ్మాయి బస్సులోకి ఎక్కారు.

కండక్టరు నా ప్రక్కన కూర్చున్న పెద్దమనిషిని అడిగాడు. "టిక్కట్టు కొన్నారా?" ఆపెద్ద మనిషి పరాగ్గా బస్సుకిటికీలోంచి బయటికి చూస్తూ, కండక్టరు ప్రశ్నకు గబుక్కున వెనుదిరిగి జేబులో చెయ్యి దూర్చాడు. ఒక నిమిషం జేబంతా తడిమి, ఒక అణా బయటికి తీశాడు.

"ఎక్కడికి?" కండక్టరు అన్నాడు.

"కోటీకి" అంటూ అణా చేత్తో పట్టుకుని కండక్టరు వైపు దీనంగా చూశాడు అతను. నలిగిపోయిన కోటు, దారాలు ఊడుతున్న ఫాంటు ఒక సంవత్సరం నుంచి పాలిష్ లేక అట్ట గట్టి అడుగు ఊడిపోతున్న బూటు. అతనొక పీద గుమాస్తాలా కనిపించాడు.

"పొరపాటయింది. జేబులో ఒక అణాయే ఉంది" నసిగాడు అతను.

"మూడణాలు యివ్వాలి!" కండక్టరు తీవ్రంగా చూశాడు.

అతను తన్ను అవమాన పరిచే బస్సులోని జనం వైపు చూసి తలదించుకున్నాడు.

"లేకపోతే దిగిపొండి యిక్కడ" నిష్కర్షగా చెప్పాడు కండక్టరు. కండక్టరు ప్రవర్తన నాకు చాలా నీచంగా కనిపించింది. అతను ఏ కారణం వల్లనో పొరపాటున డబ్బు తేవడం మర్చిపోయి ఉండవచ్చు అనుకున్నా.

"పై రెండణాలు నేనిస్తా తీసుకోండి" అంటూ అతనికి అయాచితంగా నేను దానం చేశాను.

"మీరా..... నమస్కారమండి...మళ్ళీ మీకు రేపిచ్చేస్తా!" అతను కంగారుగా మాట్లాడాడు.

"ఫరవాలేదులెండి" నవ్వాను

అతను టిక్కట్టు తీసుకున్నాడు.

"ప్రొద్దున్నే ఆసుపత్రికి వెళ్ళానండి. మా ఆవిడకు ఆరవ కాన్పు ఆరిపోయే దీపంలా వుంది. ఆ విచారంలో అన్నీ మర్చిపోయాను. అందుకే యీ అవమానం యివాళ!" అతను క్లుప్తంగా తన స్థితి నాకు వినిపించేలా ఊదాడు నా చెవిలో.

"పాపం!" నాకు తోచిన సానుభూతి చూపించాను.

అతను మళ్ళీ పరాగ్గా బస్సు కిటికీలోంచి బయటికి చూశాడు. నేను అతని వైపు చూశాను. ఆ బస్సు కిటికీలోంచి ఎండవచ్చి అతని ముఖం మీద వాలింది.ఆ ఎండలో అతని పెదాలు బిగుతుగా నవ్వాయి. అతనికి మతి భ్రమిస్తోందా?...కాదు అతన్ని అర్థం చేసుకోలేక రెండణాలిచ్చిన నాకే మతి భ్రమించిందనుకున్నాను.

అనుభూతి మార్పుకై మళ్ళీ బస్సులోకి చూశాను ఆడపిల్లల చోటులో స్థలంలేక ఆచార్యుల అమ్మాయి నంచుంది.చాలా అందంగా వుంది.బంగారు రంగులో కోల ముఖం - తెల్ల సిల్కుచీర నల్ల జాకెట్టు ఎత్తు మడమల స్లిప్పర్సు చేతిలో స్టెతోస్కోపు ఎంత అందంగా వుందో అంత చిరాగ్గా, విచారంగా బాధాకరంగా ఉంది ఆమె ముఖం.

ఉండడం ఆమె అలవాటు కాబోలు మునుపు చాలా సార్లు కూడా ఆమె అలాగే ంచింది. ఎంతో మార్ధవం తొణికిసలాడే ఆ యౌవన స్త్రీలో మందహాసం పోయి ా నిస్పృహల్లో జీవిస్తున్నట్లు ముఖం పెట్టడం హాయిగా ఉండే వయసులోని ందరికీ అవమానమే! అయితేనే! ఆమె తత్వం మారేలాలేదు.

ర్తా పత్రిక నమిలేస్తున్న పెద్ద మనిషి పత్రిక మడిచి, కళ్ళజోడు కొంచెం సరిచేద్దామని, స్సులోని జనం వైపు కలయ చూసి ఒక పెద్ద నిట్టూర్పు విడిచాడు. అప్పుడే మూడవ పంచ మహా సమరం రేగి ప్రళయం వచ్చి అంతా మాయమయి, తిరిగి నూతన సృష్టి దురుగా కనిపించినంత సంతృప్తి కనబరుస్తూ, పెదిమెలు బిగించి మరొక పెద్ద నిట్టూర్పు డిచాడు. అతని ప్రక్కనే కూర్చున్న మరొకాయన వార్తా పత్రిక చూడాలనే కుతూహలంతో ంమతమౌతూ, పత్రిక చదవగానే బలవంతంగా లాక్కున్నాడు పరధ్యానంగా మొదట త్రిక యిచ్చేసినా, తర్వాత జ్ఞప్తికి వచ్చి, ఆ పత్రిక యజమాని, కోపంగా ఒక్కసారి లించుకున్నాడు. ప్రక్కతను మాత్రం పత్రిక చదవడం మానలేదు. వీలైతే మరో క్కవాడికి కూడా అందిచ్చేలా ఉన్నాడు.

ిక్కడపల్లి

ఇరవై ఏండ్ల క్రితం అరణ్యంలా ఉండే ఆ ప్రదేశం ఇప్పుడు ఒక చిన్న పట్నంలా ారయింది. జనంతో, డాబాలతో, కల కల్లాడుతోంది. బస్సు దాటిపోతుందని, ంద్దరు ఉద్యోగస్తులు పరుగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కారు. మళ్ళీ బస్సు జనంతో టకటలాడింది. ఎదురుగా కూర్చున్నవారినిగాని, ప్రక్కగా కూర్చున్న కాలేజీ మ్మాయిలనుగాని చూడనీకుండా అడ్డుగా ఉన్నారు నుంచున్న బస్సు ప్రయాణికులు.

ఒక కాలవ రోడ్డు మీద బస్సు దుమ్ము రేగ కొడుతూ పరుగెడుతోంది. కాలువలో ళ్ళ కొద్దిగానే వున్నాయి. నీరు లేని ప్రదేశంలో చెట్లు, తుప్పలు పెరిగాయి. నాలుగైదు ట్ల ఈత చెట్లు కూడా ఉన్నాయి. చాకలివాళ్ళు బట్టలు ఉతుకుతున్నారు. ఆ కాలువ క ఎత్తు మీదినుంచి పల్లానికి పోతూంది. నీళ్ళు రాళ్ళమీదనుంచి జారుతూ మందకొడి తుకుల్లా మెల్లిగా కదలుతున్నాయి.

కాలవ వంతెన మీద బస్సు గబుక్కున ఆగింది. ఎదురుగా రెండెడ్లబండి కాలవకు డ్డుగా నిలుచుంది. ఎడ్లు బెదిరి బండిని అడ్డంగా తిప్పాయి. బస్సులోని జనమంతా ోద్యంగా బయటికి చూశారు.

కండక్టరు దిగి, బండి పోడానికి సాయం చేసి, తిరిగి వచ్చాడు బస్సు కదిలింది. లుపు తిరిగింది.

ఎదురుగా ఒక ముస్లిం యిల్లు కనిపించింది. రెండున్నర సంవత్సరాల క్రితం జనం యిక్కడ ఒకసారి చాలా గుమిగుడారు. అక్కడ వింతలు వార్తా పత్రికలు కూడా

ప్రచురించాయి. ఒక అందమైన అమ్మాయికి ఎవరో చేతపడిచేశారు. ఆమె ఒక పిచ్చిదిలా మారిపోయి బాధపడింది. పెద్ద పెద్ద రాళ్లు పట్టపగలే యింటి మీద పడుతున్నట అందరినీ హడలు కొట్టేంతపని జరిగేది ఆ యింట్లో. యింతకీ ఆ అమ్మాయిని కావాలన కుర్రాడికి యిచ్చి పెండ్లి జరుపలేదని ఆ చేతబడి జరిగిందట! అది గతించిన విషయమై ఆ సంగతి ఎరిగిన ప్రతీ వాడికీ ఆ దారిన వెడుతూంటే జ్ఞాపకం వస్తూనే వుంటుం ముఖ్యంగా పెండ్లికాని అమ్మాయిలకు, అబ్బాయిలకు. బస్సు జర్రున వేగంగా ప్రాకి

నారాయణగూడ.

నేను బస్సు దిగిపోయాను.

నారాయణగూడ చౌరస్తాకు వచ్చాను. చేతిలో ఉన్న ఉత్తరాలు పక్కనే వున్న త డబ్బాలో వేసాను; అందుకోబోయే స్నేహితులను తల్చుకుంటూ.

పెళ్ళయిన నాయుడు మామయ్య, అబద్ధమాడిన బీద గుమస్తా నల్ల పంతుల చోటిచ్చిన యువకుడు, నా పెళ్ళికి తొందరచేస్తున్న ఆడ పిల్లలుగల తండ్రి, జీ మార్పులో మారిపోతున్నా ఎన్నో అనుభూతులు, ఎన్నో నెమరువేసుకున్నా వాటికి మ ఎక్కడో దాక్కున్న ఒక్క హృదయానుబంధం!

రిక్షాకోసం ఎదురుచూశాను.

దూరాన్నుంచి నన్ను చూసిన ఒక రిక్షావాడు గబగబ సైకిలు రిక్షా తొక్కుతూ నా ముందు వాలాడు. వాడికి నేనంటే అభిమానమే వాడి నీరస జీవితానికి కావ డబ్బుమందు నా దగ్గర ఎక్కువ దొరుకుతుందని, వాడికి నేనంటే ఎంతో అభిమాన

రిక్షాలో కూర్చున్నా.

నా ఎదురుగా ఎత్తుగా గాంధీ బొమ్మ ఒకటి నుంచుంది. ఆకృతి సరిగా రాక చాలా వికృతంగా కనిపిస్తోంది. విగ్రహానికి సరైన విలువ యివ్వలేని తప్పు శిల్పిది. అంతమాత్రాన ఆ విగ్రహం విలువ పోలేదు అందుకే చాలా కాలంనుంచి ఆ బొమ్మ అక్కడే వుంది. ఆంతరంగికమైన విలువ అర్థం కాకపోతున్నా, బాహ్యమైన కృతిమ విలువలతో బ్రతుకులు కదిలిపోతున్నాయి. యివన్నీ నేర్పిన ఆ బస్సంటే నాకు ఎంతో సరదా. నాకు ఒక చిన్న ప్రపంచం కనిపిస్తుంది. అందులో రోజుకొక ప్రపంచం. తల్లితండ్రుల చుట్టూ తిరిగి ప్రపంచాన్ని చుట్టివచ్చిన గౌరవం సంపాదించుకున్న గణేశుడులా, ఒక్క బస్సులో ప్రయాణంచేస్తే ప్రపంచాన్ని చూస్తున్న సంతృప్తి పొందగల్గుతాం.

కథా నిలయం
5296
శ్రీకాకుళం